విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 30, డిసెంబర్ 2022

బోటు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కొత్తపల్లి : ఆంధ్ర - తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణానదిలో తిరుగుతున్న

తెలంగాణ బోటు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ సోముల సుధాకర్ రెడ్డి, ఎంపీపీ కుసుమలత డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో మేరీ, పోలీస్ స్టేషన్లో మత్స్యకారులతో కలిసి వినతి పత్రాలు అందజేసి మాట్లాడారు. ఎన్నో సంవత్సరాల నుంచి తెలంగాణ - ఆంధ్ర రాష్ట్రాల మధ్య ఉన్న కృష్ణానదిలో సంగమేశ్వరం, సిద్దేశ్వరం గ్రామస్తులు ఇంజన్ బోట్ల రవాణా సాగించేవారన్నారు. అయితే తెలంగాణ బోటు నిర్వహకులు తమ ప్రాంతానికొచ్చి ఇక్కడి ప్రయాణికులను కూడా బోటులో ఎక్కించుకోవడం లేదన్నారు. దీంతో బోటును నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారి కుటుంబాలను నెట్టుకురావడం కష్టంగా ఉందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి బోటు నిర్వాహకుల మధ్య కొనసాగుతున్న సమస్యను పరిష్కరించాలని కోరారు. అందుకు అధికారులు ఇరు వర్గాలను పిలిపించి సమ న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు సుధాకర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, నారాయణరెడ్డి, ఎర్రమఠం సర్పంచ్ బాల ఎల్లయ్య, మత్స్యకారులు పెద్ద స్వామి, కోటకొండ నాగిరెడ్డి, పేపర్ బిచ్చన్న, నాగిరెడ్డి, జగన్, మునగాల నరసింహ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యం

విశాలాంధ్ర - నంద్యాల : ఎస్టీయు నంద్యాల జిల్లా కేంద్రంలో పాణ్యం, మహానంది మండలాల

విద్యాశాఖాధికారులు కోటయ్య,రామసుబ్బయ్య,ఎస్టీయు రాష్ట్ర సహాధ్యక్షులు ఎస్. చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఎస్టీయు నంద్యాల జిల్లా శాఖ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది.జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అజాంబేగ్,మౌలాలి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు,ఏ ఒక్క ఆర్థిక సమస్య పరిష్కారం కాకపోవడంతో వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,కనుక ప్రధాన ఉద్యోగ సంఘాల నాయకులు వారి స్వప్రయోజనాలను పక్కనపెట్టి,ఉద్యోగుల ప్రయోజనాల కొరకై ఐక్య పోరాటాలకు సిద్ధం కాకపోతే,ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక రాష్ట్ర స్థాయిలో జెఎసి ఏర్పాటు కావాల్సి వస్తుందన్నారు.రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ,ప్రధానోపాధ్యాయులుతిరుపతయ్య, ప్రచార సాంకేతిక కమిటీ కన్వీనర్ నాగేంద్రకుమార్,జిల్లా ఉపాధ్యాక్షులు అమీర్,నంద్యాల మండల అధ్యక్షులు శ్రీనివాసరావు,రంగస్వామి,గురునాథ్,సోమయ్య,మల్లేశ్వరుదు,వుల్లయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - బనగానపల్లి: బనగానపల్లె పట్టణంలో ప్రభుత్వ స్థలాల ఆక్రమించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రామకృష్ణకు సీపీఐ జిల్లా సమితి సభ్యుడు డి బాలకృష్ణ ఆధ్వర్యంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ రోజురోజుకు పెరుగుతున్నది దీంతో బడా నాయకులు లబ్ధి పొందుతున్నారని విమర్శించారు. ఎవరైతే నిరుపేదలైఇల్లు లేని వారై ఉంటారో వారికే ప్రభుత్వం ఇళ్లపట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇది వరకే తాము జుర్రెరూ వాగు వెంట ఉన్న ఆక్రమణదారులను తొలగించి ఆ స్థలాలను పేద

ప్రజలకు పంచిపెట్టాలని అడగడం జరిగిందని ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే కమ్యూనిస్టు పార్టీ ఆద్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కాలింగ్ రాముడు, ఖాదర్ ,హెూటల్ రాముడు ,సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

విశాలాంధ్ర-చాగలమర్రి : గ్రామాల్లో రైతులకు విక్రయించే విత్తనాలు నకిలీవి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏవో రంగనేతాజీ హెచ్చరించారు. చాగలమర్రి పట్టణంలోని లక్ష్మీవెంకటసాయి సీడ్స్ దుకాణాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలో విత్తనాల స్టాకును పరిశీలించారు. అనంతరం నువ్వులు, కొర్రల వితనాలను నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబుకు పంపించామని ఏవో వివరించారు.

వ్యాపార దుకాణాల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణంలోని పలు వ్యాపార సంస్థలు తమ

దుకాణాల లీజు ఒప్పందాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆళ్లగడ్డ సబ్ రిజిస్టర్ అబ్దుల్ సత్తార్ తెలిపారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక్క ఆళ్లగడ్డ పట్టణంలో 2000కు పైగా దుకాణాలు ఉన్నాయని, వీటిలో 20 శాతం మాత్రమే అసలైన యజమానులు ఉన్నారన్నారు. మిగతా వారందరూ లీజ్ ఒప్పందం మీద ఏళ్ల తరబడిగా నడుపుకుంటున్నారని వీటికి చట్టబద్ధత లేదన్నారు. దుకాణాలను లీజుకు పొందిన వ్యాపారులు వాటి చట్టబద్ధత కోసం కొద్ది వ్యయంతో తమ కార్యాలయంలో దాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. లేనిపక్షంలో 70, 74 రిజిస్ట్రేషన్ యాక్ట్ ద్వారా వారికి నోటీసులు జారీచేసి జరిమానా సైతం వసూలు చేస్తామన్నారు. అగ్రిమెంటు చట్టబద్ధత పొందిన వ్యాపారులు ప్రభుత్వపరమైన ప్రయోజనాలకు అర్హులవుతారని సబ్ రిజిస్టర్ తెలిపారు. ఈ విషయమై తాము ఆళ్లగడ్డ పట్టణంలో స్పెషల్ డ్రైవ్ ను కూడా త్వరలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

టిటిడి ఈవో ధర్మారెడ్డికి పరామర్శ

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : పుత్రవియోగంతో బాధపడుతున్న తిరుమల



తిరుపతి దేవస్థానం ఈవో,ఐఏఎస్ అధికారి ధర్మారెడ్డి దంపతులను గురువారం మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ విశాక్, మాజీ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ సునీల్ అరోరా,తదితరులు పారుమంచాల గ్రామానికి చేరుకొని ధర్మారెడ్డిని పరామర్శించారు. ముందుగా చంద్రమౌళి రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ధర్మారెడ్డి దంపతులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అధైర్య పడవద్దు అంటూ ధర్మారెడ్డి దంపతులకు భరోసా కల్పించారు.

విద్యార్థుల్లో పోటీ తత్వం పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: విద్యార్థులు చదువులో రాణించాలంటే పోటీతత్వం అలవర్చుకోవాలని ప్రిన్సిపాల్ నూర్జహాన్ అన్నారు. గురువారం స్థానిక మోడల్ స్కూల్లో గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు షీల్డ్, మెమెంటోను అందజేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రామానుజన్ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన గణిత ఎగ్జిబిషన్ చూపర్లను ఎంతో ఆకట్టుకుంది. అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతి

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : మండలంలోని కోటపాడు గ్రామ పరిధిలోని వరిమలకుంట దగ్గర కుక్కల దాడిలో ఎం నడిపి వీరయ్య కు చెందిన 15 గొర్రె పిల్లలు గురువారం మృతి చెందాయి. గొర్రెల రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న కంచెను దాటి ఊరు కుక్కలు దాడి చేయడంతో గొర్రె పిల్లలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఉదయమే ఈ ఘటన చోటు చేసుకోవడంతో గొర్రెల కాపర్లు ఆందోళన చెందుతున్నారు సమాచారం అందుకున్న పశువైద్యాధికారిని పద్మావతి ఘటనా స్థలానికి చేరుకుని మృతి చెందిన గొర్రె పిల్లలకు పోస్టుమార్టం నిర్వహించారు నివేదికను ఉన్నత అధికారులకు పంపిస్తామని తెలిపారు. జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం డైరెక్టర్ జయరాముడు ఘటన స్థలానికి చేరుకొని బాధిత వీరయ్య నుండి వివరాలు అడిగి తెలుసుకుని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రతిభకు పెద్ద పీట,ముందుకు వచ్చిన దాతలు

విశాలాంధ్ర-వెలుగోడు : విద్యా వ్యవస్థ లో విప్లవాత్మక మార్పులుముఖ్యమంత్రి

తీసుకు వచ్చారని ,కేరళను మించి పోయే పరిస్థితి ఉందని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి,ఎంపిపి లాలం రమేష్ అన్నారు. వెలుగోడు మండలం లో 8,10 తరగతి విద్యార్థుల ప్రతిభకు పెద్ద పీట వేయడానికి ట్యాబుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు ముందు కు వచ్చారు. వచ్చే ఏడాది నుంచి 8 తరగతి లో ప్రథమ శ్రేణి వస్తే ఎంపిపి లాలం రమేష్ రూ.10 వేలు, ద్వితీయ శ్రేణికి .జెడ్పిటిసి తనయుడు షంషిర్, అలాగే 10 తరగతి లో ప్రథమ శ్రేణికి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి రూ.10 వేలు, ద్వితీయ శ్రేణికి భువనేశ్వర్ రెడ్డి రూ.8 వేలు, తృతీయ శ్రేణికి సర్పంచ్ జైపాల్ రూ.5వేలు, బాలికల్లో 10 తరగతి ప్రథమ శ్రేణికి మోత్కూరు సుధాకర్ రెడ్డి రూ.5 వేలు, ద్వితీయ శ్రేణికి విద్యా కమిటీ చైర్మన్ అచ్చయ్య రూ.3 వేలు నగదు పంపిణీ చేస్తామన్నారు.

విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర-నందికొట్కూరు : రాష్ట్ర వైఎస్ఆర్సిపి ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని నియోజవర్గ ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మరియు గాంధీ మెమోరియల్ హై స్కూల్ నందు విద్యార్థి విద్యార్థినులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి వినూత్నంగా ప్రవేశపెట్టిన బైజుస్ ఉచిత ట్యాబులను ఎనిమిదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు.మున్సిపల్ కౌన్సిలర్ మొల్ల జాకీర్ హుస్సేన్, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ రమాదేవి,మండల విద్యాధికారి నీ ఫైజునిసా బేగం,నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉసనయ్య, పాఠశాల హెచ్ఎం తనీష్ కుమార్, సిబ్బంది, వైసిపి నాయకులు తమ్మడపల్లి విక్టర్,జాన్,దేశెట్టి శ్రీనివాసులు, శాతనకోట వెంకటేశ్వర్లు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రసవం కోసం వస్తే ఇంటికి పంపించిన వైద్య అధికారులు

విశాలాంధ్ర-నందికొట్కూరు : వైద్యో నారాయణ హరి అన్న నాధుడికి కళంకం తెస్తున్నారు కొందరు వైద్యసిబ్బంది.ఏమాత్రం కనికరం లేకుండా వైద్యాన్ని నిరాకరించడం దారుణం నిరుపేద గర్భిణి కాన్పు కోసం వస్తే వైద్యం చేయడానికి బదులు,దయా దాక్షిణ్యం లేకుం డా వెనక్కి పంపేశారు.ప్రసవం కోసం వచ్చిన గర్భిణికి సకాలంలో వైద్యం అందించడంలో వైద్య అధికారులు నిర్లక్ష్యం కనబరచడంతో రోడ్డు

మార్గంలోని ప్రసవమైన సంఘటన ఆలస్యంగా చోటు చేసుకుంది.ఈ సంఘటన బుధవారం నందికొట్కూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆస్పత్రిలో చోటు చేసుకుంది.బాధిత కుటుంబీకుల కథనం ప్రకారం. నందికొట్కూర్ మండల పరిధిలోని అల్లూరు గ్రామానికి చెందిన చెంచు లక్ష్మి ఆరవ ప్రసవం కోసం బుధవారం 11 గంటల సమయంలో నందికొట్కూరు ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చింది. సాధారణ కాన్పు అయ్యేలా చూస్తామని వైద్యులు చెప్పారు.వైద్యాధికారి ప్రవీణ్ తన సిబ్బంది పరీక్షలు నిర్వహించి ఇప్పుడే డెలివరీ సమయం కాలేదు ఇంకా రెండు నెలల సమయం ఉంది కాబట్టి మరల రమ్మని చెప్పడంతో తిరిగి తమ గ్రామానికి వెళ్తుండగా ప్రయాణంలో ప్రసవం అయిందని బంధువులు తెలిపారు.వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించి. కాన్పు సమయంలో ఇంటికి వెళ్లిపోండి అని చెప్పడం వల్లే రోడ్డు మార్గంలోని కాన్పు కావడం జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఈ విషయమై వైద్య అధికారి రాయుడును వివరణ అడగగా బుధవారం నేను సెలవులో ఉన్నాను కావున ఇలాంటివి మరలా పునరుద్ధమైతే బాధ్యుల పైన తగినచర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్లో అన్ని విధాలుగా గర్భిణీలకు సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

కందుకూరు ఘటన దురదృష్టకరం

విశాలాంధ్ర - నంద్యాల : నెల్లూరు జిల్లా కందుకూరులో టిడిపి అదినేత

చంద్రబాబు సభలో జరిగిన ఘటన దురదృష్టకరమని ఘటనను రాజకీయాలు చేయవద్దని నంద్యాల టిడిపి నేతలు పేర్కొన్నారు. గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కందుకూరులో చంద్రబాబు సభలో ప్రమాదానికి గురై మరణించిన టిడిపి కార్యకర్తల కుటుంబాలకు సంతాపం తెలిపారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెళ్ల శ్రీరాములు, రాష్ట్ర తెలుగు మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ జైనాబి, రాష్ట్ర ఎస్సి సెల్ అధికార ప్రతినిధి మద్దికెర కైలాష్, పట్టణ అధ్యక్షుడు మానియార్ ఖలీల్, ఫ్లోర్ లీడర్ మాబువలి, టిడిపి నాయకులు ఉప్పరి సురేష్, శేఖర్, పర్వేజ్, హరి, జాకీర్, అమీర్, బాబాఫకృద్దిన్, నాగేశ్వరరావు గౌడ్, జియా, మస్తాన్ బాబా, బాలు, మధు, సోమన్న, నబీ రసూల్, నసీరా, లక్ష్మి పాల్గొనడం జరిగింది.

విశాలాంధ్ర - పాణ్యం : కందుకూరులో నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభలో తొక్కిసలాటలో ఎనిమిది మంది చనిపోవడం చాలా బాధాకరం.ఆ కుటుంబ సభ్యులకు పాణ్యం మండల తెలుగుదేశం పార్టీ తరపున ప్రగాఢ సంతాపం తెలుపుకుంటున్నామని టీడీపీరాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి లాయర్ బాబు నంద్యాల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రమణ మూర్తిలు అన్నారు. పాణ్యం మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంపిటిసి రంగ రమేష్ .వాల్మీకి బోయ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు గుజ్జుల సుబ్బయ్య.నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ

సభ్యులు ఖాదర్ బాషా.మాజీ ఎంపీటీసీ వెంకటరమణ.వెంకటాద్రి .ఇప్ప సుధాకర్ సుబ్బయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

విశాలాంధ్ర-బనగానపల్లి : నెల్లూరు జిల్లా కందుకూరులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో 8 మంది టిడిపి కార్యకర్తలు మరణించినందుకు స్థానిక టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి అత్తర్ జావీద్ హుస్సేన్, నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరు సీనయ్య, పట్టణ ఉపసర్పంచ్ బురా నుద్దీన్, పట్టణ అధ్యక్షుడు ఖాసిం బాబు, వార్డ్ మెంబర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. పార్టీ తరపున చంద్రబాబు నాయుడు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటిస్తూ పిల్లల చదువులకు అండగా ఉంటావని భరోసా హర్షించదగ్గ విషయం అన్నారు.

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: నెల్లూరు జిల్లా కందుకూరులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో చోటుచేసుకున్న తొక్కిసలాటలో ఎనిమిది మంది దుర్మరణం చెందడం విషాదకరమని తెదేపా నేతలు వంగాల శివరామి రెడ్డి, సాయి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేణు గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాషాలు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ తరపున రూ.10 లక్షల ఆర్థిక సహాయంతో పాటుగా ఇతర అన్నివిధాలా ఆదుకుంటామని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని వారు పేర్కొన్నారు.

కబడ్డీ టోర్నమెంట్ విజేత

విశాలాంధ్ర - పగిద్యాల : మండల పరిధిలోని పాతముచ్చుమర్రి గ్రామంలో

క్రిస్మస్ సందర్భంగా డాక్టర్ బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కబడ్డీ పోటీలకు కర్నూలు, నంద్యాల జిల్లా స్థాయి పురుషుల విభాగంలో 30 జట్లు పాల్గొన్నాయి. మ్యాచులు మొత్తం నాకౌట్ పద్ధతిలో నిర్వహించారు. కబడ్డీ పోటీలలో పోటాపోటీగా పురుషులు కబాడీ ఆడారు. కబడ్డీ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి విజేత కర్నూలు స్టేడియం 15000, రెండవ బహుమతి విజేత సుంకేసుల 8000, మూడవ బహుమతి విజేత ఆత్మకూరు 4000, నాలుగో బహుమతి దామగట్ల 2000విజేతలకు నగదు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా నందికొట్కూరు బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి కొండేపోగు చిన్న సుంకన్న మాట్లాడుతూ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను కనబరిచి క్రమశిక్షణతో ఆడి గ్రామానికి టోర్నమెంటుకు మంచి పేరు సాధించారని క్రీడాకారులు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.క్రమశిక్షణ అనేది క్రీడాకారునికి ఎంతో అవసరమని తెలిపారు. అలాగే నేటి అపజయం రేపటి విజయానికి మూలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాబు, నాగరాజు పాల్గొన్నారు.

మూడేళ్లలో విధ్వంస పాలన

విశాలాంధ్ర - నంద్యాల : చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా వైసిపి ప్రభుత్వం వ్యవస్థలను మంటగలిపిందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజక ఇంఛార్జి భూమా బ్రహ్మానందరెడ్డి మండిపడ్డారు. ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణం 14 వార్డులో మాజీ ఎమ్మెల్యే భూమా అద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 14వ వార్డు ప్రజలు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే భూమాకు ఘనస్వాగతం పలికారు.అనంతరం భూమా ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భగా భూమా మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయన్నారు.విధ్వంసం,దోపిడీ మినహా మూడున్నరేళ్ళుగా వైసిపి ప్రభుత్వం అభివృద్ధి మరచిపోయిందన్నారు.2024 ఎన్నికల్లో ఈప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు.నాగేశ్వర గౌడ్,సూరజ్,వలీ,దస్తగిరి,వినయ్,బాస్కర రెడ్డి,జీలాన్, గోవింద నాయుడు, హుస్సేన్, మస్తాన్, టిడిపి నాయకులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

వాలంటీర్ పోస్టులకు మౌఖిక పరీక్ష

విశాలాంధ్ర-పగద్యాల : వివిధ కారణాలవల్ల ఖాళీగా ఉన్న మూడు గ్రామ వాలంటరీ పోస్ట్ లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం మండల పరిషత్ కార్యాలయం నందు త్రీ మెన్ కమిటీ సభ్యులు తాసిల్దార్ భారతి, ఎంపీడీవో వెంకటరమణ, ఈ ఓ ఆర్ డి వుల్లయ్య, ఆధ్వర్యంలో మౌఖిక పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. మౌఖిక పరీక్షకు ఎనిమిది మంది అభ్యర్థులు అర్హత సాధించగా ఐదు మంది మాత్రమే హాజరైనట్లు తెలిపారు.

విద్యార్థులకు ట్యాబ్ లు అందజేత

విశాలాంధ్ర - బండి ఆత్మకూర్ : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పాఠశాల నందు గురువారము ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ,విద్యా కమిటీ చైర్మన్ బిఏ గారి మా భాష విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ ట్యాబులను విద్యార్థులకు పంపిణీ చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంత కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు దే రెడ్డి చిన్న సంజీవరెడ్డి ,మండల కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి ,మాజీ మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి,మాజీ సర్పంచ్ రాజంరెడ్డి,సుజాతమ్మ ఇటికెల చిన్న సుబ్బారెడ్డి, సర్పంచ్ పరంటూరు సర్పంచ్ రేగటి జగన్మోహన్ రెడ్డి ఎరుకలి సంధ్య. మండల కోఆప్షన్ నెంబర్ దూదేకుల జమాల్ బాషా ఎం పి ఓ కరిముల్లా. ప్రిన్సిపల్ మొహమ్మద్ రఫీ తహశీల్దార్ ఉమారాణి మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కొత్తపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి శ్రీరాములు అధ్యక్షతన జెడ్పీటీసీ సోముల సుధాకర్ రెడ్డి, ఎంపీపీ కుసుమలత గురువారం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలకు పెద్దపీట

వేశారన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశంతో నాడు-నేడులో భాగంగా ప్రతి పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. అయితే మండలంలోని ఆయా చెంచు గూడేల్లోని గిరిజన పాఠశాలల్లో సరైన విద్య అందడంలేదని, ఆ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు నాణ్యమైన అందించేలా చొరవ తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమ విద్యతో పాటు ట్యాబ్ లు అందజేయడం హర్షించదగ్గవిషయమన్నారు. అందువల్ల ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, నారాయణ, అయుబ్, అహ్మద్, వైసీపీ నాయకులు జనార్ధన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీ పై విచారణ

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామం వడ్డె పేట కాలనీకి చెందిన వ్యక్తి ఇచ్చిన స్పందన అర్జీ పై ఎంపీడీవో సుబ్బరాజు గురువారం విచారణ చూశారు.కాలనీకి చెందిన హరి కాలనీలో ఖాళీగా ఉన్న బోరులో కొత్త బోరు వేయాలని కోరుతూ ఇటీవల స్పందనలో అర్జీ ఇచ్చాడు.కాలిగా ఉన్న బోర్ ను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీవో తెలిపారు. అనంతరం గ్రామ సచివాలయమును తనిఖీ చేశారు. వీరి వెంట అర్ డబ్లు ఎస్ ఏ ఈ సుబ్రహ్మణ్యం, సిబ్బంది ఉన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-డోన్ : ఎస్టీయూ 2023 నూతన సంవత్సర క్యాలెండరును

గురువారం డోన్ మండల విద్యాశాఖధికారి ఎ. ప్రభాకర్ స్థానిక మండల విద్యా శాఖాధి కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి ఇక్బాల్ ,రాష్ట్ర కౌన్సిలర్ జి.వి.రమణ, జిల్లా కౌన్సిలర్లు పి. మౌలాలి, సి.శ్రీనివాసులు, శివప్రసాద్,టి. శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు కె.ఎన్.నందప్ప,డోన్ మండల ఎస్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ హుస్సేన్, భాస్కర్, ఆర్థిక మీడియా కన్వీనర్లు రామ్మోహన్, విశ్వనాథ్ మరియు ఎస్టీయూ సీనియర్ నాయకులు ఎం.ఎ శ్రీనివాసులు,సుంకన్న, రామదాసు,పరమేష్, మద్దిలేటి, నాగన్న, రాము నాయక్,మునీంద్ర, రామచంద్రుడు, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: ప్రజా సమస్యలను వైకాపా ప్రభుత్వం గాలికి వదిలేసిందని టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల రామేశ్వర రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాలతో మురళీమోహన్ రెడ్డితో కలిసి ఆయన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమన్ని నిర్వహించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి వారు ఇంటింటి ప్రచారం చేశారు. ప్రభుత్వ విధానాలతో నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, నాపరాల పరిశ్రమను నాశనం చేసి ఇక్కడి ప్రజల జీవనోపాధిని గండి కొట్టారని వారు తెలిపారు. టిడిపి అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆదరించాలని వారు కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రవి ప్రకాష్ రెడ్డి, పీసీ వెంకటేశ్వర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, పుల్లారెడ్డి పెద్దిరాజు మధు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

కేడిసిసి బ్యాంక్ శాఖ ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణంలోని ఖలిల్ సిద్దిక్ స్కూల్ పక్కన వున్నటువంటి కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నూనెపల్లె బ్రాంచిని మున్సిపల్ హైస్కూల్ ఎదురుగా ఏర్పాటు చేసినట్లు బ్యాంక్ మేనేజర్ సుధారాణి తెలిపారు. ఈ నూతన బ్రాంచిని కెడిసిసి బ్యాంక్ చైర్ పర్సన్ మహాలక్ష్మి ప్రారంభించారు. డైరెక్టర్లు వెంకటేశ్వరమ్మ, వెంకట రమణారెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సిఇఓ రామాంజనేయులు, జిల్లా ఆర్ ఓ శివలీల, డిసిఓ విజయకుమారి, డిఎల్ సిఓ వెంకట కృష్ణ, విజయకుమార్, భరద్వాస్, ఉమా మహేశ్వరరెడ్డి, కృష్ణమూర్తి, శ్రీనాథరెడ్డి బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. ఖాతాదారులు, ప్రజలు గమనించాలన్నారు.

పట్టుబడిన వాహనాల వేలం

విశాలాంధ్ర-బనగానపల్లి: సబ్ స్టేషన్ పరిధిలో మద్యం రవాణా చేస్తూ వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను స్థానిక సెబ్ కార్యాలయం నందు నంద్యాల ఎన్ ఫోర్స్ మెంట్ సూపరెంట్ శ్రీధర్ రావు, సెబ్ సీఐ సుభాష్ ఆధ్వర్యంలో వేలం వేయడం జరిగింది. 58 వాహనాలు వేలంలోకి తీసుకురాగా 56 వాహనలను వ్యక్తులు వేలంపాటల దక్కించుకోవడం వల్ల6,90,000 రూపాయలు ఆదాయం వచ్చినట్లు సెబ్ సుభాషిని తెలిపారు.

రోగులకు పౌష్టికాహారం సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర-పాములపాడు : ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్షయవ్యాధిగ్రస్థులకు పౌష్టికాహార కిట్ల అందజేశారు, మండల కేంద్రమైన పాములపాడు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిగ్రస్తులకు కిట్ల పంపిణీ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకెటర్ మల్లికార్జున, యం.ఎల్.హెచ్.పి మమత ఇద్దరు క్షయవ్యాధి గ్రస్థులకు 6 నెలల చికిత్స కాలంలో రూ.500 విలువచేసే పౌష్టికాహార సామగ్రి కిట్ ను ప్రతినెల అందజేస్తామని తెలిపారు,క్షయవ్యాధి పౌష్టికాహార లోపం వల్ల కూడా వస్తుందని క్షయవ్యాధి నిర్మూలనలో పౌష్టికాహారం కీలకం అని వైద్యాధికారి గులాబ్ షా మోమిన్ తెలియజేశారు, క్షయవ్యాధి పరీక్ష మరియు మందులు ప్రతి ప్రాథమిక కేంద్రంలో ఉచితంగా అందిస్తారని తెలిపారు.టిబి సూపర్వైజర్లు చెరుకు రవికుమార్,కల్లూరి పెద్ద మస్తానయ్య సూపర్వైజర్లు గుర్రప్ప,ఝాన్సీ యం.ఎల్.హెచ్.పి సృజన మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని సోముల రమణారెడ్డి క్రికెట్ స్పోర్ట్స్

అకాడమీలో గురువారం నంద్యాల జిల్లా హ్యాండ్ బాల్ బాలికల జట్టుకు అకాడమీ కార్యదర్శి డాక్టర్ ఏ.వి. రామసుబ్రమణ్యం, ఇన్నర్ వీల్ క్లబ్ కార్యదర్శి కృష్ణవేణి ప్రియ క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. అకాడమీ కార్యదర్శి డాక్టర్ ఏ. వి. రామసుబ్రహ్మణ్యం,కోచ్ సుబ్బరాయుడులు మాట్లాడుతూ సోముల రమణారెడ్డి అకాడమీలో ఈనెల 25వ తేదీ నుంచి 29వ తేదీ వరకు నంద్యాల జిల్లా హ్యాండ్ బాల్ బాలికల జట్టుకు శిక్షణ శిబిరం జరిగింది. ఈ జట్టు ఈనెల 30, 31వ తేదీలలో అనంతపురం జిల్లా కదిరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారన్నారు. రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించాలని క్రీడాకారులకు సూచించారు.

ఆస్తి కన్నా విద్య గొప్పది

విశాలాంధ్ర - చిప్పగిరి: ఆస్తి కన్నా విద్య గొప్పదని భావించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 8వ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థినిలకు విద్యలో పరిజ్ఞానం పెంపొందించేందుకు డిజిటల్ క్లాసుల ద్వారా విద్యను అభ్యసించాలని ట్యాబ్ లు పంపిణీ చేయడం జరిగిందని దేగల హాల్ గ్రామ సర్పంచ్ నీలకంఠ అన్నారు. గురువారం మండల పరిధిలోని దేగల హాల్ జిల్లా పరిషత్ పాఠశాల నందు 8వ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థినీలకు ట్యాబ్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు విద్య అభివృద్ధి కోసం 8వ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థినీలకు ట్యాబ్ లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు లాలు స్వామి పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమీలమ్మతో పాటు 20 కుటుంబాలు సీపీఐలో చేరిక

విశాలాంధ్ర - కర్నూలు : నగరంలోని 19 వార్డుకు చెందిన మహిళా సమాఖ్య నాయకురాలు ప్రమీలమ్మతో పాటు సుమారు 20 కుటుంబాలు సీపీఐలో చేరి సభ్యత్వం సీకరించినట్లు సీపీఐ జిల్లాకార్యవర్గ సభ్యులు కె జగన్నాథం, నగర కార్యదర్శి పీ రామకృష్ణారెడ్డిలు తెలిపారు. గురువారం సీపీఐ కార్యాలయంలో జగన్నాథం వారికి సభ్యత్వం ఇచ్చి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ గతంలో సీపీఐ , మహిళా సమాఖ్యలో ప్రమీలమ్మ క్రియాశీలకంగా పనిచేసిందన్నారు. కొన్ని అనివార్య కారణాల వలన స్తబ్ధతగా ఉన్న ప్రమీలమ్మ మరలా పార్టీలో క్రియాశీల పాత్ర పోషించేందుకు ముందుకు రావడం శుభసూచకమన్నారు. ఈ సందర్భంగా ప్రమీలమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో నేడు మహిళలపై జరుగుతున్న దాడులు అగాయిత్యాలపై మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గళమెత్తి నినదిస్తామని, రాష్ట్రప్రభుత్వం మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. హోంశాఖ మంత్రులుగా మహిళలు ఉన్నప్పటికి మహిళలపై దాడులు అరికట్టడంలో వారు పూర్తిగా విఫలం చెందారన్నారు. వరలక్ష్మీ, శశికళ, చంద్రకళ, విజయ, పావని,సుధ తది తరులు ప్రమీలమ్మతో పాటు పార్టీ సభ్యత్వం స్వీకరించారు. ఈ

కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు నాగరాజు, వెంకటేష్, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ వైద్య సేవలు అందాలి

విశాలాంధ్ర-మంత్రాలయం : అవసరమైన ప్రతి ఇంటికి వైద్య సేవలు అందించాలని మంత్రాలయం నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో 104 మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవికుమార్, వైద్యులు భావన, ఇందు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి బోకే అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అవసరమైన వారికి వైద్య సేవలు అందించాలని సూచించారు. రాంపురం గ్రామంలో 104 ద్వారా అవసరమైన వారందరూ వైద్య సేవలు పొందాలని గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల నాయకులు పెట్రోలు బంక్ శీనన్న తదితరులు ఉన్నారు.

డ్రైనేజీలలో పూడిక తీయాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు :మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో

డ్రైనేజీలు పూడికతో నిండి పోయాయని వెంటనే పూడిక తీయాలని ఎంపీటీసీ సభ్యులు, తెలుగు మహిళా జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ అధికారులను డిమాండ్ చేశారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో డ్రైనేజీలు చెత్త చెదారంతో నిండిపోయాయన్నారు. ప్రజలు అనారోగ్య పాలవుతున్నారన్నారు. అయినప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. స్వచ్ఛ భారత్ మాత్రం కాగితాలకే పరిమితం అయిందన్నారు. త్వరలోనే గ్రామంలో చౌడేశ్వరి దేవర ఉందని సంబంధిత అధికారులు స్పందించి వెంటనే డ్రైనేజీలలో పూడిక తీయించి గ్రామంలో పారిశుధ్యం నెలకొల్పాలని కోరారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

విశాలాంధ్ర-కర్నూలు లీగల్ : పారిశ్రామిక కార్మికుల అర్హతకు సంబంధించి

వివిధ సంక్షేమ పథకాలు గురించి అవగాహన సదస్సు పిల్లల భిక్షాటన నిర్మూలనపై ప్రత్యేక ప్రచారం కర్నూలు న్యాయ సేవ సదను నందు గౌరవ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. శ్రీనివాస రావు గారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు ఈ గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు ను జిల్లా న్యాయ సేవ సదన్, కర్నూలు నందు నిర్వహించడమైనది, ఈ సదస్సులో కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు పారిశ్రామిక కార్మికుల కోసం స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ న్యాయ సేవ సదస్సు నందు నిర్వహించారు, పారిశ్రామిక కార్మికుల వారి అర్హతకు సంబంధించి వివిధ సంక్షేమ పథకాలకు అవసరమైన సహాయం సంబంధిత ప్రభుత్వం శాఖలు, స్వచ్ఛంద సంస్థలు అందజేస్తాయని తెలియజేశారు. పిల్లల భిక్షాటన నిర్మూలనపై ప్రత్యేక ప్రచారం న్యాయ సేవ సదన్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంబ శివ, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్, జూబెద బేగం, చైర్ పర్సన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,రంగా రెడ్డి సమన్వయకర్త, చైల్డ్ లైన్ ఎన్జిఓ లు, కార్మికులు, పోలీసు వారు పాల్గొనారు.

ఘనంగా మండల ఎంపీపీ జన్మదినం



విశాలాంధ్ర-కృష్ణగిరి : మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి పుట్టినరోజు వేడుకలు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలో ఉన్న నాయకులు కె.ఈ.సుభాషిని, బ్రహ్మానంద రెడ్డి, మాధవరావు, తెలుగు వెంకటేష్, వెంకటేశ్వర రెడ్డి ,లక్ష్మీకాంత్ రెడ్డి చంద్రమోహన్ గౌడ్ ,శ్రీనాథ్ రెడ్డి, సుభాష్ సుదర్శన్ ఆచారి ,తిరుపాల్, బిల్లా వెంకటేష్ సురేష్, మల్లీ, తదితరులు కేక్ కట్ చేసి పుష్పగుచ్చంతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ మండల అధ్యక్షులుగా ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిని ఆయన కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని ఉన్నతమైన పదవులు అలంకరించాలని మనసారా కోరుకుంటున్నానని ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కుటుంబానికి అండగా ఉంటాం

విశాలాంధ్ర-కర్నూలు లీగల్ : కర్నూలు నగరంలో నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 22వ తేదీ రాత్రి చేరిన్ నగర్ లోని సవారి తోట కాలనీ చివర గల ఇంద్రినది ఒడ్డు వద్ద గాడిబండ ఆమోస్ అనే వ్యక్తిని కొట్టి చంపి పెట్రోల్ పోసి తగలబెట్టిన విషయంలో గురువారం కర్నూల్ గాడిబండ ఆమోస్ నివాసానికి చేరుకొని ఈ సంఘటన గురించి అడిగి తెలుసుకుంటున్న మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ అమోస్ కుటుంబానికి ఓదార్చి వారికి ధైర్యం ఎం చెప్పారు ఆ కుటుంబానికి అండదండగా ఉంటామని ఆయన తెలిపారు.

పేదల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వం

ఆర్థిక శాఖ మంత్రి
బుగ్గన రాజేంద్ర నాథరెడ్డి

విశాలాంధ్ర-ప్యాపిలి : వైసిపి పార్టీ అధికారంలోకి రాగానే పేదలను దృష్టిలో ఉంచుకొని నవరత్నాల పేరుతో అనేక ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత మా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథరెడ్డి అన్నారు. గురువారం హైవే రోడ్డు నుంచి వెంగనాంపల్లి గ్రామం మీదుగా బనగానపల్లెకు1కోటి50 లక్షల రూపాయలతో బీటీ రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ప్యాపిలి వైసిపి పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అనేక పథకాల ద్వారా వారి ఖాతాలో జమ చేస్తున్నామని అంతేకాకుండా ఏ ప్రభుత్వము చేయలేని పనులు మేము చేస్తున్నామని ఆయన అన్నారు. గత టిడిపి ప్రభుత్వం 40 వేల కోట్లు అప్పులు చేశారని మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు సంవత్సరాలు కరోనా బారిన పడి ఆదాయము తగ్గిన విషయం అందరికీ తెలిసినదేనని కానీ మా పథకాల్ని కొనసాగించామని పేదల ఖాతాలలో జమ చేశామని ఆయన అన్నారు. మండల పరిధిలోని రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు బీటీ రోడ్లు వేయించామని డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని, విద్యార్థులకు మంచి ఉన్నత చదువుల కోసం ఫీజు రియంబర్స్మెంట్

ప్రభుత్వమే చెల్లిస్తుందని తల్లిదండ్రులు విద్యార్థులను ఉన్నత చదువులు చదివించాలని ఆయన కోరారు. రైతుల కోసం రైతు భరోసా పేరుతో సంవత్సరానికి 13500 వారి ఖాతాల్లో జమ చేసి వారికి అండగా నిలుస్తున్నామని కావున ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలనుయు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బోరెడ్డి శ్రీ రామ్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, కోన మురళీధర్ రెడ్డి, శ్రీరాములు, రాజా నారాయణ మూర్తి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-కర్నూల్ లీగల్ : కల్లూరు మండలం రేమడురు గ్రామం వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ లో 20 కుటుంబాలు మండల అధ్యక్షుడు రామాంజనేయులు గారి ఆధ్వర్యంలో లో గౌరు చరిత రెడ్డి గారి సమక్షం లో తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది వీరిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. పార్టీలో చేరినవారు రామచంద్రుడు,దస్తగిరి,శ్రీరాములు,జైలు,అయన్న,సుదర్శన్,ఒనువ ఖలన్న,రాముడు,పుల్లయ్య, ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు పార్వతమ్మ,పెద్దాకొట్టల రంగ రెడ్డి, దొడ్డిపాడు బాషా పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర వెల్దుర్తి రూరల్: స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం గతంలో నాటు సారా కేసులు ఉన్న వారిపై కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మట్కా ,పేకాట, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని.ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బాలకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన తారు రోడ్డు వేయాలి

విశాలాంధ్ర- పత్తికొండ: పత్తికొండ నుండి దూదేకొండ వరకు నూతన తారు రోడ్డు వేయాలని ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు కారన్న, పెద్ద ఈరన్న లు డిమాండ్ చేశారు. గురువారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో

డి ఎల్ పి ఓ శ్రీకాంత్ చౌదరికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి పత్తికొండ నుండి దూదేకొండ వరకు తారు రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతల మయమైందని, ఈ మార్గము గుండా ప్రయాణించే వాహనదారులు అనేక సందర్భాలలో ప్రమాదాలకు గురై, ఇటీవల కాలంలో ఇద్దరు యువకులు మృతి చెందడం జరిగిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బి అధికారు లు నూతన రోడ్డు వేయకుండా ప్యాచ్ వర్క్ మాత్రమే చేపట్టడం సరైంది కాదని, తక్షణమే నూతన తారు రోడ్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, సీపీఐ పట్టణ కార్యదర్శి ఎన్.రామాంజనేయులు, తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి రంగన్న, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వై.ఎన్.వెంకట రాముడు, నాయకులు రాజప్ప, కాశి, పులికొండ, మోహన్, పెద్ద రంగన్న, పరమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై సర్వే

విశాలాంధ్ర-కోడుమూరు : పట్టణంలోని ప్రభుత్వ గ్రామకంఠం భూములు,రస్తా పోరంబోకు స్థలాలు,వంక పోరంబోకు స్థలాల గుర్తింపులో భాగంగా పట్టణంలోని 103 సర్వేనెంబర్ గల ముడుమలగుర్తి-కోడుమూరు పాత రోడ్డును సర్వే చేస్తున్నట్లు మండల తహసిల్దార్ శేషఫణీ చెప్పారు. గురువారం ఉదయం మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ అజయ్ భాస్కర్,మండల సర్వేయర్ సునీల్ లు

రెవెన్యూ సిబ్బందితో కలిసి పట్టణంలోని 103 సర్వేనెంబర్ పరిధిలో ఉన్న ప్రభుత్వ రస్తాను సర్వే నిర్వహించే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా తహసిల్దార్ శేషఫణీ మాట్లాడుతూ రస్తాలో ఇరువైపులా హద్దులు ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన వారిని గుర్తించి వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ స్థలలాను ఆక్రమించిన వారికి గ్రామ పంచాయతీ అధికారుల ద్వారా నోటీసులు ఇచ్చి ఖాళీ చేయిస్తామని పేర్కొన్నారు.ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోగ్రామ సచివాలయ సర్వేయర్లు మాదన్న,వీఆర్వోలు ఎల్లప్ప,నారాయణ,వీఆర్ఏలు నాగరాజు,కొండయ్య పాల్గొన్నారు.

పబ్లిసిటీ పిచ్చి వల్లే కందుకూరు సంఘటన

విశాలాంధ్ర -కర్నూల్ సిటీ : చంద్రబాబుకు ఉన్న పబ్లిసిటీ పిచ్చి వల్లే కందుకూరు సంఘటనలో 8 మంది బలయ్యారని వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు బివై రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కందుకూరు ఘటన పై విచారణ వ్యక్తం చేస్తున్నామని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. చంద్రబాబు సభలో జనం ఎక్కువగా కనబడం లేదని, టీడీపీ నేతలు ఇరుకు సందుల్లో సభ ఏర్పాటు చేశారని, ఈ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ఆయన ఆరోపించారు.ఈ ప్రమాదానికి కారకులైన వారిపై 302 కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు జిల్లా అభివృద్ధిపై కేంద్ర మాజీ సహాయ మంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సవాల్ ను స్వీకరిస్తున్నామని, బహిరంగ చర్చకు ఎప్పుడైనా ఎక్కడైనా సిద్ధమేనని బీవై రామయ్య తెలిపారు.గత మూడున్నర ఏళ్లుగా జిడిపి వృద్ధి చెందింది కోట్లకు కనిపించడం లేదని, దిగజారి మాట్లాడి తన స్థాయిని దిగజార్చుకుంటున్నారని విమర్శించారు. 2019

ఎన్నికల ముందు వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ పనులకు నిధులు మంజూరు చేస్తూ హడావిడిగా జీవో తెచ్చారని విమర్శించారు. జిల్లా వెనుకబాటుకు టీడీపీ ,కాంగ్రెస్సే కారణమన్నారు.కష్టకాలంలో కూడా సంక్షేమాన్ని కొనసాగిస్తున్నా జగన్ పై అబండాలు వేయడం సరికాదని, జిల్లా అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిహెచ్ మద్దయ్య, దేవ పూజ ధనుంజయ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తాం

విశాలాంధ్ర-కర్నూల్ లీగల్ : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని 32 వ వార్డులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు .కాటసాని రాంభూపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గురువారం పాణ్యం నియోజకవర్గ పరిధిలోని,కల్లూరు అర్బన్ 32 వ వార్డులోని 81 వ సచివాలయం ముజఫర్ నగర్ లో గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కాలనీలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన,అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ముజఫర్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న టాబ్ లను ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ...మన జగనన్న పేద పిల్లలు చదువుకోవడానికి ఇచ్చిన పథకాలు చాలా అద్భుతమైనవి.మీరు వాటిని ఉపయోగించుకోవాలి.ఈ టాబ్ లను చదువుకు మాత్రమే ఉపయోగించు కోవాలి అని అన్నారు.పాఠశాల లోని టీచర్లు పిల్లలకు బాగా చదువు చెప్పాలని,వారిని బాగా తీర్చిదిద్దాలని అన్నారు,ముందుగా టీచర్లు క్రమశిక్షణ నేర్చుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో...స్థానిక వార్డ్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటి మెంబర్ సాన శ్రీనివాసులు,కార్పొరేటర్లు...దండు లక్ష్మీకాంత్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,నారాయణరెడ్డి,వైజా బాలచంద్రా రెడ్డి,ఎరుకల వెంకటేశ్వర్లు,కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర రెడ్డి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్సిసెల్ శివ సందేపోగు,వైఎస్సార్ సీపీ నాయకులు...పెద్ద టేకూరు హనుమంతు రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,పర్ల సుంకన్న,శంకర్ రెడ్డి,సాయి,32 వ వార్డులోని వైఎస్సార్ సీపీ నాయకులు...గోపినాథ్,ఇస్మాయిల్,ఉస్మాన్,షెక్షా వలి,రామన్న,హెూటల్ భాష,రామాంజనేయులు,ముళ్ల హుస్సేన్ సాహెబ్,అబ్దుల్లా,హరి,విద్యా కమిటీ చైర్మన్ రాజు(సిరాజ్), మనోరాజు, నరేష్,విద్యాశాఖ అధికారులు...ఎం.ఈ.ఓ,శ్రీనివాసులు,పాఠశాల సిబ్బంది,ఎలెక్ట్రికల్ ఏ.ఈ.నాగరాజు,ట్యాప్ ఇన్స్పెక్టర్ వెంకట రాముడు,ఇంకా నియోజకవర్గ పరిధిలోని పలువురు నాయకులు, కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది,సంబందిత అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాం

ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి

విశాలాంధ్ర - మంత్రాలయం :నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హ్యాట్రిక్ ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , వైఎస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి అన్నారు. గురువారం మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామంలో రెండో రోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బుక్ లెట్ ను అందజేసి పథకాల వివరాలను చదివి వినిపిస్తు ముందుకు సాగారు. గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో పలు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. మరి కొన్ని చోట్ల సీసీ రోడ్లు వేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా ప్రతి సచివాలయం పరిధిలో అభివృద్ధి పనులకు సీఎం జగన్ మోహన్ రెడ్డి నిధులు కేటాయిస్తున్నారని ఎమ్మెల్యే వివరించారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. గ్రామంలోని పలువురు నాయకులు ఎమ్మెల్యే, యువ నేత కు శాలువ కప్పి గజమాల వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ జి. భీమిరెడ్డి, ఇన్ చార్జ్ విశ్వనాథ్ రెడ్డి, ఎస్ఐ కిరణ్ , మాజీ వైస్ ఎంపీపీ వెంకోబా, మండల స్థాయి అధికారులు, నాయకులు కోసిగి హనుమంతు, రోగప్ప, బొజ్జప్ప, రవి రెడ్డి, రాము, నరసింహులు, ఆర్. కే. ఈరన్న, డీలర్ నాగేష్, డీలర్ బొజ్జప్ప, పెద్దయ్య, మజ్జిగ శ్రీనివాసులు, కొసిగి నారాయణ, నేమలికల్లు ఊరుకుంద, మజ్జిగ భీమా, వర ప్రసాద్, దుబ్బన్న, శంకరప్ప, రాజు, పోలి నరసప్ప వీరితో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రాంపురం రెడ్డి సోదరుల అభిమానులు తదితరులు ఉన్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : తెలుగునాడు విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన జిల్లా వ్యాప్త విద్యాసంస్థల బంద్ కార్యక్రమం విజయవంతం అయ్యింది. కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు స్వయంగా సెలవు ప్రకటించగా, ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలను టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు బంద్ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామాంజినేయులు మాట్లాడుతూ విద్యా వ్యవస్థ ను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి నిరసిస్తూ విద్యాసంస్థల బంద్ కు పిలిపి ఇవ్వడం జరిగిందని,అనూహ్యస్పందనతో బంద్ విజయవంతమైందన్నారు. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించి కేజీ నుండి పీజీ వరకు చదివే విద్యార్థులను రోడ్లపైకి తెస్తున్నారని విమర్శించారు. అమ్మ ఒడి ద్వారా 40 లక్షల మందికి ఎగనామం పెట్టారని ఆరోపించారు. విద్యా దీవెన వసతి దీవెన ద్వారా నేటికీ ఫీసు రి ఎంబర్సుమెంట్ మొండి బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల ఆత్మ హత్యలకు ప్రేరేపించేలా రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందన్నారు.జీఓ 77 ను రద్దు చేసి పేద బడుగు బలహీనవర్గాలకు ఉన్నత విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రామ ప్రకాష్,నాయకులు అమన్,తెలుగు హేమంత్,రవి కుమార్,శివ,కాశీ శేకర్ పాల్గొన్నారు.

హెూళగుంద : టీ ఎన్ఎస్ఎఫ్ జిల్లా కమిటీ పిలుపుమేరకు గురువారం హెూళగుంద మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలలుబంద్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ మండల కార్యదర్శి మల్లికార్జున మండల అధ్యక్షుడు నాగరాజ్ మండల సహాయ కార్యదర్శి సురేష్ శెట్టి మాట్లాడుతూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం అయింది ఆరోపించారు. విద్యా వ్యవస్థ నిర్వీర్యం పై రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి పై వ్యతిరేక నిర్ణయాలు తక్షణమే వెనుక తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 71 రద్దుచేసి పీజీ విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్ వర్తింపు చెయ్యాలన్నారు. ఎయిడేడ్ విద్యా వ్యవస్థను పునః ప్రారంభించాలని ,పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని, ప్రతి ఒక్కవిద్యార్థికి విద్య దీవెన ,వసతి దీవెన అమ్మఒడి పూర్తిస్థాయిలో అందించే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిఎన్ఎస్ఎఫ్ మండల నాయకులు అమీర్ శ్రీహరి స్వామి హెబ్బటం తేజు మల్లికార్జున మరియు స్వామి వందవాగిలి శీను తదితరులు పాల్గొన్నారు.

ఇన్నోవా హైక్రాస్ ధరలు ప్రకటించిన టయోటా కిర్లోస్కర్ మోటర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తోన్న తమ నూతన ఇన్నోవా హైక్రాస్ ధరలను టయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకెఎం) వెల్లడించారు. టయోటా విడుదల చేసిన ఈ నూతన వాహనం 18,30,000 రూపాయల నుంచి 28,97,000 రూపాయలు (ఎక్స్‌షోరూమ్)లో లభిస్తుంది. టయోటా ఈ సరికొత్త కారును నవంబర్ 2022న విడుదల చేయడంతో పాటుగా బుకింగ్స్ కూడా ప్రారంభించినట్లు తెలిపారు. అన్ని గ్రేడ్‌లకూ భారతదేశ వ్యాప్తంగా ఒకే ధరలు వర్తిస్తాయని, ప్లాటినమ్ పెరల్ వైట్ కలర్‌కు అదనపు ప్రీమియం వర్తిస్తుందని టీకెఎం సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ తెలిపారు.

వెలంపల్లిపై అసత్య ఆరోపణలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీలు కొందరితో కుమ్మక్కై ఆయనపై అసత్య ఆరోపణలు చేస్తున్నాయని స్థల యజమాని కాసుల వెంకట శ్రీనివాసరావు స్పష్టం చేశారు. క్రాంబేరోడ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అండ కబ్జాకాండ పేరుతో ఒక దినపత్రికలో వచ్చిన వార్త కథనాన్ని ఆయన తీవ్రంగా తీవ్రంగా ఖండించారు. కబ్జాపేరుతో వస్తున్న ఆరోపణలకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ స్థలానికి శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాస్ కు ఏ విధమైన సంబంధం లేదని ఆయనను రాజకీయంగా ఎదుర్కోలేక కబ్జాదారులకు అండగా ఉంటున్నారని అసత్య ఆరోపణలు అసత్య కథనాలు రాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. విలేకరుల సమావేశంలో స్థల యజమానులు కాసుల వెంకటనారాయణ, కాసుల వెంకట శ్రీనివాసరావు, కాసుల బ్రహ్మేంద్ర కుమార్, కాసుల నిఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఒన్ ఫర్ అవర్ ప్లానెట్' ప్రారంభించిన పెర్నార్డ్ రికార్డ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : వైన్ అండ్ స్పిరిట్స్ పరిశ్రమలో అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన పెర్నార్డ్ రికార్డ్ ఇండియా (పీఆర్ఎస్ఐ), పరిశ్రమలో మొట్టమొదటిసారిగా ఒన్ ఫర్ అవర్ ప్లానెట్ కార్యక్రమం ప్రారంభినట్లు పెర్నార్డ్ రికార్డ్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్, రంజిత్ ఓక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తమ వాల్యూ చైన్ వ్యాప్తంగా అంటే గింజ మొదలు గ్లాస్ వరకూ ప్రతి దశలోనూ తమ కార్బన్ పుట్ ప్రింట్ను తగ్గించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. పెర్నార్డ్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ కార్తీక్ మోహింద్రా మాట్లాడుతూ ఈ ప్రపంచం ఇప్పుడు నూతన యుగపు సస్టెయినబిలిటీ వైపు పయనిస్తుందన్నారు. పర్యావరణ స్పృహ కలిగిన వినియోగదారుల అవసరాలు తాము తీరుస్తున్నామన్నారు. ఈ ప్రచారం ద్వారా తాము కేవలం పర్యావరణ స్పృహ కలిగిన కొనుగోలు నిర్ణయాలకు స్ఫూర్తినందించడం మాత్రమే కాదు, ఈ మహోన్నత లక్ష్యాన్ని విజయవంతం చేసేలా ప్రేరేపించడం, తమకు సహాయపడేలా చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామన్నామని వివరించారు.

లక్కీ ఫ్యాషన్స్ ప్రారంభించిన సినీ హీరోయిన్ మృణాల్ టాకూర్

విశాలాంధ్ర-విజయవాడ (లక్ష్మీపేట) : సీతారామం ఫేం హీరోయిన్ మృణాల్ ఠాకూర్ విజయవాడలో సందడి చేసింది.బందర్ రోడ్డు లో నూతనంగా లక్కీ షాపింగ్ మాల్ ను ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, సీతారామం మూవీ హీరోయిన్ మృణాల్ ఠాకూర్, మాజీ ఎంపీ గోకరాజు గంగ రాజు, ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి, వైస్సార్సీపీ తూర్పు ఇంచార్జి దేవినేని అవినాష్ లు పాల్గొన్నారు. విజయవాడ లాంటి మహా నగరం లో లక్కీ షాపింగ్ మాల్ వస్త్ర సముదయాన్ని ఏర్పాటు చేసిన లక్కీ షాపింగ్ మాల్ యాజమాన్యం శ్రీనివాస్, రత్తయ్య, స్వామి లను అభినందించారు. విశాఖ నగరంలో లక్కీ షాపింగ్ మాల్ తో ట్రెండ్ సృష్టించిన యాజమాన్యం విజయవాడలో ఆరో బ్రాంచ్ నెల్కొల్పడం హర్షణీయమని వాళ్ళు కొనియాడారు. నాలుగు అంతస్థుల విశాల భవనం లో లేడీస్, జెంట్స్, కిడ్స్ రెడీ మెడ్, వేరేటీస్ తోపాటు పట్టు వస్త్రాలను నగర వాసులకు అందుబాటులోకి తీసుకు రావడం స్వాగతస్తున్నామని పేర్కొన్నారు.లక్కీ షాపింగ్ మాల్ ని ప్రారంభించిన సీతారామం సినిమా హీరోయిన్ మృణాల్ టాకూర్ షో రూమ్‌లో నాలుగు అంతస్తులో సందడి చేశారు. కంచి పట్టు చీరలను ఆసక్తిగా తిలకించిన ఆమె వాటిని ధరించి ఫోటోలకు ఫోజులు ఇచ్చారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను విజయవాడ రావడం సంతోషంగా ఉందన్నారు. న్యూ ఇయర్ పండుగ సంక్రాంతి పండుగలు పురస్కరించుకొని లక్కీ షాపింగ్ మాల్ అందిస్తున్న బంపర్ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.లక్కీ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి జోగి రమేష్ కు లక్కీ షాపింగ్ మాల్ ఓనర్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియ జేశారు. తక్కువ ధరలకే నాణ్యమైన వస్త్రాలను అందించడం లక్కీ షాపింగ్ మాల్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ ప్రాంత వాసులు తమను అందరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

బ్యాడ్మింటన్‌లో రైల్వే ఉద్యోగికి బంగారు పతకం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : సీనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో రైల్వే ఉద్యోగి బంగారు పతకాన్ని గెలుచుకున్నారు.68వ సీనియర్ నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 24 నుండి 28 వరకు కేరళలోని కొల్లాంలోని కొట్టారక్కరలో జరుగుతున్నాయి.అందులో గూడూరులో సిగ్నల్ & టెలికమ్యూనికేషన్స్ విభాగంలో టెక్నీషియన్-1గా విధులు నిర్వహిస్తున్న ఎమ్.రవీంద్ర బాబు ఈ పోటీలో రైల్వే తరుపున పాల్గొన్నారు.బుధవారం జరిగిన ఫైనల్స్‌లో తమిళనాడు రాష్ట్ర జట్టును ఓడించి ఇండియన్ రైల్వేస్ జట్టు మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. దాంతో రవీంద్ర బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. ఇండియన్ రైల్వేస్ జట్టు తరపున నేషనల్స్‌లోని అన్ని మ్యాచ్‌లలో అడారు. అతని ఆట నైపుణ్యానికి ప్రేక్షకుల నుండి భారీ చప్పట్లు అందుకున్నాడు. అంతకుముందు సౌత్ సెంట్రల్ రైల్వే జట్టుకు ప్రాతినిధ్యం వహించడం ద్వారా గత నెలలో చెన్నైలోని ఐసిఎఫ్‌లో జరిగిన ఆల్ ఇండియా రైల్వే బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నారు. అతని అత్యుత్తమ వ్యక్తిగత ప్రదర్శన కోసం భారతీయ రైల్వే జట్టుకు ఎంపికయ్యాడు. డిఆర్ఎం శివేంద్ర మోహన్, ఏడిఆర్‌లు డి. శ్రీనివాసరావు(ఇన్ఫ్రాస్ట్రక్చర్), ఎమ్.శ్రీకాంత్(ఆపరేషన్స్) డివిజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్స్ ఈరియర్ డీఎప్పీ వల్లేశ్వర బి తొక్కల,సీనియర్ డిఎస్‌టిఈ ఆర్.విశ్వనాథ్ రెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి డివిజన్ గర్వించేలా చేసినందుకు రవీంద్రను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అకాక్షించారు.

దొనబండ క్వారీ ప్రాంతంలో గంజాయి దగ్ధం

విశాలాంధ్ర- కంచికచర్ల: విజయవాడ పోలీసు కమిషనరేట్ పరిధిలో భారీగా పట్టుబడిన నిషేధిత గంజాయిని కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని దొనబండ క్వారీ ప్రాంతంలో మరోమారు డిసిపి మోకా సత్తిబాబు ఆధ్వర్యంలో గుట్టలుగా పేర్చి దగ్ధం చేశారు. కొద్దిరోజుల క్రితం సుమారు 14 వేల కేజీలు దగ్ధం చేసిన పోలీసులు మరో మారు కమిషనరేట్ పరిధిలో ఆరు స్టేషన్లలో దొరికిన సుమారు 7400 కిలోల గంజాయిని గురువారం దహనం చేశారు. మండలం పరిటాల సమీపంలోని దొనబండ క్వారీ ప్రాంతంలో నందిగామ గ్రామీణ సీఐ ఐ.వి.నాగేంద్రకుమార్ ఆధ్వర్యంలో గంజాయి కుప్పల బట్టీలకు డిసిపి మోకా సత్తిబాబు నిప్పంటించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ 1992 నుంచి వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ. 3 కోట్లు ఉంటుందని చెప్పారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. కళాశాలలకు గంజాయి సరఫరా చేస్తున్న నెట్‌వర్క్‌లపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. గంజాయి తదితర ముత్తు పదార్థాల వాడకం పై వచ్చే అనార్థాలను యువతకు విద్యార్థులకు కౌన్సిలింగ్ ద్వారా వివరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఏసిపి జి నాగేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు ఏసీపీలు, సిఐలు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడి పోస్టుల భర్తీకి దరఖాస్తులు

విశాలాంధ్ర-తిరువూరు: తిరువూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న కార్యకర్తలు, ఆయాల పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని సిడిపివో జీ సత్యవతి తెలిపారు. తిరువూరు సుందరయ్య నగర్ లో అంగన్వాడీ కార్యకర్త పోస్టు ఓపెన్ కేటగిరి కి కేటాయించామని, మల్లేల ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో, కొత్తపల్లి మినీ అంగన్వాడి కేంద్రం, కొత్త రేపూడి కేంద్రాల్లో హెల్పర్ పోస్ట్ లను ఓపెన్ క్యాటగిరికి, లింగాల కేంద్రంలో హెల్పర్ పోస్టులను బిసి- బి కేటగిరీకి రిజర్వు చేసినట్లు తెలిపారు. 21 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి, 10వ తరగతి ఉత్తీర్ణులైన మహిళ అభ్యర్థులు నిర్ణీత నమునాలో దరఖాస్తులను జనవరి 5వ తేదీ లోపు తిరువూరు ప్రాజెక్టు కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

రెడ్‌క్రాస్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రజలకు సేవలు అందించడంలో రెడ్‌క్రాస్ సహకారం మరువలేనిదని, యూత్ రెడ్‌క్రాస్ సహకారంతో గుండెపోటు నివారణపై ప్రతి కుటుంబంలో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. భవాని దీక్షల విరమణ సందర్భంగా ఇంద్రకీలాద్రిపై భక్తులకు సేవలందించిన కేబీఎన్, శారద కళాశాల యూత్ రెడ్‌క్రాస్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్కర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలు, ప్రత్యేక ఉత్సవాల వంటి సందర్భాలలో ప్రజలకు ఇండియన్ రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ముఖ్యంగా కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూత్ రెడ్‌క్రాస్ విద్యార్థులు స్వచ్ఛందగా ముందుకు వచ్చి ఎటువంటి లాభాపేక్ష లేకుండా సేవలందించడం మరువలేనిదన్నారు. యూత్ రెడ్‌క్రాస్ సభ్యుల సేవలను వినియోగించుకునేందుకు జిల్లా యంత్రాంగం పిలుపు ఇచ్చిన తక్షణమే సైన్యంలా ముందుకు వచ్చి సేవలను అందించి అధికారులు, ప్రజల మనస్సులను దోచుకుంటారన్నారు. అటువంటి వారిని గుర్తించి ప్రశంసించాల్సిన అవసరం ఉందన్నారు. పాశ్చాత్యదేశాల్లో వాలంటీరి సేవలను గౌరవప్రదంగా భావించి స్వచ్ఛందగా సేవలు అందించేందుకు ముందుకు వస్తారన్నారు. విద్యా, వైద్య రంగాల్లో సేవలందించడం ద్వారా ఆయా రంగాల్లో భాగస్వాములు కావాలన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాలో యూత్ రెడ్‌క్రాస్ సహకారంతో ప్రతి కుటుంబంలో గుండె పోటును గుర్తించేలా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గుండె పోటుపై అవగాహన లేక అనేక మంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఎదురవుతున్నాయన్నారు. కార్డియో పల్మనరీ రిసస్కియేషన్(సీపీఆర్) ప్రాథమిక చికిత్సపై అవగాహన కల్పించినట్లయితే మరణాలను నివారించవచ్చన్నారు. త్వరలో విజయవాడ రూరల్ మండలంలోని అంబాపురం గ్రామంలో యూత్ రెడ్‌క్రాస్ ద్వారా సీపీఆర్ ప్రాథమిక చికిత్సపై అవగాహన కల్పించనున్నామన్నారు. దశరా ఉత్సవాలు, భవాని దీక్షల విరమణ సమయంలో భక్తులకు నగరానికి చెందిన పలు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు అందించిన సేవలు అభినందనీయమన్నారు. కేబీఎన్, శారద కళాశాలల ఎన్ఎస్ఎస్ యూత్ రెడ్‌క్రాస్ విద్యార్థుల సేవలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జీ.సమరం, రెడ్‌క్రాస్ జిల్లా మేనేజర్ సీహెచ్.శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్ సిబ్బంది రాధిక, అశోక్, జీ.రంజిత్, ఆర్.ఈశ్వర్, కే.శివయ్య, టీ.హేమసునీత, శారద కళాశాల కో-ఆర్డినేటర్ ఏ.దుర్గాప్రసాద్, కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు వీ.శేషగిరిరావు, డీ.పవన్‌కుమార్, సాంబశివరావు, ఆయా కాళాశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

యూనియన్ బ్యాంక్ మధురానగర్ శాఖ విలీనం నిలుపుదల

ఫలించిన మాజీ కార్పొరేటర్ లక్ష్మీతులసి పోరాటం

బ్యాంకు ముందు ఖాతాదారుల సంబరాలు

విశాలాంధ్ర-విజయవాడ : మధురానగర్‌లోని యూనియన్ బ్యాంక్ శాఖను మాచవరం బ్రాంచ్‌లో విలీనం చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని బ్యాంకు ఉన్నతాధికారులు ఉపసంహరించుకున్నారు. దీంతో బ్యాంకు ఖాతాదారులు మధురానగర్ శాఖ ముందు గురువారం సంబరాలు చేసుకున్నారు. నవంబరు 15వ తేదిన మాచవరం బ్రాంచ్ నుంచి లావాదేవీలు జరుగుతాయని ఖాతాదారులకు పత్రికా ప్రకటన ద్వారా బ్యాంకు అధికారులు తెలియజేయటం జరిగింది. ఆ ప్రకటన చూసిన మాజీ కార్పొరేటర్ లక్ష్మీతులసి బ్యాంక్ శాఖను మధురానగర్ నుంచి తరలించకుండా ఉండేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. పేద ప్రజలకు అందుబాటులో ఉందని, లాభాల బాటలో పని చేస్తుందని, బ్యాంకు తరలిస్తే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారని, బస్ సౌకర్యం కూడా లేదని వివరిస్తూ ప్రార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్యేలకు, స్థానిక పజా ప్రతినిధులకు, రాజకీయ పార్టీలకు, బ్యాంకు ప్రధాన కార్యాలయానికి, ఉన్నతాధికారులకు లేఖలు రాశారు. న్యాయస్థానానికి కూడా వెళ్లారు. న్యాయస్థానం బ్యాంక్ తరలింపుపై స్టే విధించింది. చివరకి శుక్రవారం నుంచి రిలేనిరాహార దీక్షలు చేపట్టేందుకు సన్నాహాలు చేసుకున్నారు. దీంతో బ్యాంక్ శాఖ విలీనంపై పునరాలోచించిన అధికారులు విలీన నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. మధురానగర్ ప్రాంతానికి కార్పొరేటర్‌గా ఉన్న లక్ష్మీతులసి 2008 అక్కడి ప్రజలకు బ్యాంకు సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఎంతో కృషి చేశారు. ఆంధ్రాబ్యాంక్ వారితో సంప్రదించి మధురానగర్‌లో బ్రాంచ్ ఏర్పాటు చేయించారు. ఈ బ్యాంక్‌ను 2008 జనవరి 24వ తేదిన లక్ష్మీతులసి చేతులు మీదుగా ప్రారంభించటం జరిగింది. ఈ బ్యాంకును మధురానగర్ నుంచి తరలించకుండా చూసేందుకు ఆమె చేసిన పోరాటం ఫలించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకు ప్రధాన కార్యాలయం నిర్ణయం తీసుకుని ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవటం దేశ చరిత్రలో ప్రప్రథమని తెలిపారు. బ్యాంకు విలీనం అవుతుందని ఆందోళన చెంది తమ డిపాజిట్లు, లాకర్లను ఉపసంహరించుకున్న ఖాతాదారులు తిరిగి యధావిధిగా మధురానగర్ శాఖలో తమ డిపాజిట్లు, లాకర్లు కొనసాగించాలని కోరారు. బ్యాంకును లాభాల బాటలో ఉంచేందుకు ఉపసంహరించుకున్న డిపాజిట్లను తిరిగి బ్యాంకులో వేయాలని అభ్యర్థించారు. బ్యాంకు ఖాతాదారులు ఆమెకు మిఠాయిలు తినిపించి అభినందించారు. పూలమాలలో సత్కరించారు.

ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రజల సౌకర్యం బస్సులు నడపాలని బీసీ సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు షేక్ బోయిన సుబ్రహ్మణ్యం అన్నారు. రాత్రి వేళల్లో గుడివాడ నుంచి మచిలీపట్నం కు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు రాత్రి వేళలో బస్సు సౌకర్యం లేనందువల్ల గుడివాడ నుంచి మచిలీపట్నం రావడానికి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. రాత్రి 8 గంటలకే చివరి బస్సు కావడంతో ఇబ్బంది ఏర్పడుతొందన్నారు. కాబట్టి రాత్రి 10 గంటలకు మరొక బస్సు సర్వీసును గుడివాడ నుంచి మచిలీపట్నంకు ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్ కు బీసీ సంక్షేమ సంఘం తరఫున వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి పట్టణ అధ్యక్షులు తోట బాబు, జోగి శివ, విశ్వనాథ్ పల్లి సుబ్రహ్మణ్యం, బెల్లంకొండ రవి, చేబోయిన కోటేశ్వరరావు, జన్ను గోవిందు,పుట్టి రాజశేఖర్,బోయిన మురళి, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : కృష్ణలంక 22వ డివిజన్‌లోని ఎస్‌వీ రెడ్డి మున్సిపల్ హైస్కూల్‌లో జగనన్న విద్యాకానుక పథకం కింద 8వ తరగతి చదువుతున్న 39 మంది విద్యార్థులకు స్థానిక కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి గురువారం ట్యాబ్‌లు అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లితండ్రులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి, వైస్సార్సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త దేవినేని అవినాష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, పలువుర స్థానిక పెద్దలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అంగనవాడి కార్యకర్తలు, సహాయకులకు దరఖాస్తులు

విశాలాంధ్ర-నందిగామ: ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న ఐదు అంగనవాడి కార్యకర్తలు, మూడు అంగన్వాడి సహాయకరాండ్ల పోస్టులకు వచ్చేనెల జనవరి 5వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులు ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేయాలని సిడిపిఓ భాగ్య రేణుక గురువారం ఒక ప్రకటనలులో తెలిపారు.అంగన్వాడి కార్యకర్త లకు అంగన్వాడి కేంద్రంలో నందిగామ రైతు పేట-2 ఓసి, అశోక్ నగర్ ఓసి, డివిఆర్ కాలనీ-2 లో బిసి మైనార్టీ, తక్కెళ్ళపాడు-1 లో ఎస్సీ, చింతలపాడు-1 లో బిసి-డి పోస్టు, అంగన్వాడి సహాయకురాండ్ల కు కొల్లికొల్ల-2 లో బిసి- డి, మల్లపాడు-1 లో ఎస్సీ, ముప్పాళ్ళ-5 లో ఓసి మహిళలకు కేటాయించినట్టు సిడిపివో తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు పదో తరగతి పాసై, 2022 జూలై ఒకటో తేదీకి 21 సంవత్సరం నిండి 35 సంవత్సరాల లోపు మహిళలు, దివ్యాంగులకు నిబంధనల ప్రకారం దరఖాస్తులు చేసుకోవచ్చని ఆమె తెలిపారు, వివరాలకు నందిగామ ఐసిడిఎస్ కార్యాలయంలో ను,94 40 81 45 98 ఫోన్ నెంబర్లు ద్వారా వివరాలు సంప్రదించవచ్చునని సిడిపిఓ తెలిపారు.

టీడీపీ కార్యకర్తలకు ఘన నివాళి

విశాలాంధ్ర-వీరులపాడు: నెల్లూరు జిల్లా కందుకూరులో నిర్వహించిన టిడిపి సభలో జరిగిన ఘటనలో కార్యకర్తలు మరణించడం తీవ్ర ఆవేదనకు గురి చేసిందని వీరులపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొంద్రగుంట శ్రీనివాస్ అన్నారు. మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జుజ్జూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశం లో బుధవారం రాత్రి చంద్రబాబు సభకు హాజరై దుర్ఘటనలో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సంతాపాన్ని తెలియజేస్తూ వారి పవిత్ర ఆత్మ కు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జిలు చీదిరాల భారతరెడ్డి, యర్రగుంట కృష్ణరావు, యూనిట్ ఇన్చార్జి కాపా రాంబాబు నాయకులు ఐటీడీపీ కొమ్మూరి శేషు,గుర్రం శ్రీహరి నాయకులు గురవయ్య,మాదల కోటయ్య, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు

టాయ్స్ అండ్ గిఫ్ట్స్ షాపులో విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-గంపలగూడెం : మండలంలోని తోట మూలలో ధన్ మన్ టాయ్స్ అండ్ గిఫ్ట్స్ షాపులో గురువారం సాయంత్రం 20 22 వ సంవత్సరంలో కొనుగోలు చేసిన వినియోగదారులకు షాప్ అధినేత కే .ధనరాజ్ డ్రా ద్వారా ప్రథమ ద్వితీయ బహుమతులు ,మరియు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు .ప్రథమ బహుమతి మేడూరు గ్రామానికి చెందిన అడ్డగిరి. కిషోర్ కు, ద్వితీయ బహుమతి గంపలగూడెం కు చెందిన హరికృష్ణకు, కన్సోలేషన్ బహుమతులు బి. జమలయ్య, కే. దీప్తి లకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు కొంగల. మోజెస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ వైద్యులు డాక్టర్ కే. కిరణ్ కుమార్ మరియు వినియోగదారులు పాల్గొన్నారు.

తాత్కాలిక భవనంతో సరి..!

పూర్తిస్థాయి వసతి, సదుపాయాలకు నోచుకోని గిరిజన విద్యార్థులు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విద్యావ్యాప్తి దిశగా మా వంతు కృషి చేస్తున్నాం, రూ.కోట్లు వెచ్చించి మరీ నాడు-నేడు, ట్యాబ్‌ల పంపిణీ అమలు చేస్తున్నాం. ఇది ప్రభుత్వం ఇటీవల ఇస్తున్న ప్రకటన ఇందుకు భిన్నంగా గిరిజన విద్యార్థులకు అవసరమైన స్థాయిలో సదుపాయాల కల్పనకు గత కొన్ని సంవత్సరాలుగా వేచి చూస్తున్న దుస్థితి విస్సన్నపేట గురుకుల విద్యాలయంలో ఎదురవుతోంది. వివరాల్లోకి వెళితే...విస్సన్నపేటలో గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 2016-17 విద్యాసంవత్సరంలో బాలుర గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు. నాడు తాత్కాలిక భవనం నిర్మించి, తరగతులు ఆరంభించేశారు. నాటి నుంచి నేటి వరకు ఈ భవనాలే విద్యార్థులకు దిక్కయ్యాయి. ఆరంభంలో 120మంది విద్యార్థులతో ప్రారంభించిన విద్యాలయం నేడు 300మందికి పైగా విద్యార్థుల సంఖ్యకు చేరుకుంది. తాత్కాలిక ప్రారంభం కావటంతో ఆటస్థలం, ఉపాధ్యాయుల గృహాలే కాక, కనీసం విద్యార్థులకు అవసరమైన పూర్తిస్థాయి వసతి సదుపాయాలు సైతం ఏర్పాటు చేయలేదు. కేంద్రప్రభుత్వం ఉపప్రణాళిక నిధుల ద్వారా గురుకుల విద్యాలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం దీని నిర్మాణానికి అవసరమైన స్థలం చూపకపోవటంతో నాటి భవనమే నేటికీ దిక్కవుతోంది. ఆడుకునేందుకు స్థలం లేదు, నివసించేందుకు సదుపాయం లేదు. 33 తరగతి గదులు అవసరముండగా, 12 గదులతో నెట్టుకొస్తున్నారు. చివరికి విద్యార్థులకు అవసరమైన బాత్‌రూములు, మరుగుదొడ్లు సైతం లేవు. ఒకే గదిలో పగలు తరగతులు, రాత్రి నిద్రించేందుకు సదుపాయాలు చూసుకోలేని దుస్థితిని వారు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై ప్రిన్సిపల్ జి.జాన్సన్ దేవరాజ్‌ను విచారించగా, విద్యార్థులకు అవసరమైన పూర్తిస్థాయిలో తరగతిగదులు, బాత్‌రూములు, మరుగుదొడ్లు లేని విషయం వాస్తవమేనన్నారు. వసతి, తరగతుల బోధనకు సంబంధించి ఒకే గదులు వినియోగిస్తూ, బోధన నెట్టుకొస్తున్న మాట వాస్తవమేనన్నారు. పాఠశాల ఏర్పాటు సమయంలో నిర్మించిన తాత్కాలిక భవనంలోనే నేటికీ విద్యాలయం కొనసాగటమే ఇందుకు కారణమన్నారు. పూర్తిస్థాయి సదుపాయాలతో శాశ్వత భవనాల నిర్మాణానికి కేంద్రప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం అందుకు అవసరమైన స్థలం చూపకపోవటమే ఇందుకు కారణంగా పేర్కొన్నారు. విస్సన్నపేట మండలంలో పలుచోట్ల రెవిన్యూశాఖకు స్థలాలున్న విషయం తెలిసి, తమ శాఖకు స్థలం చూపాలని పలుమార్లు మండలస్థాయి అధికారులను కోరినా, సమస్య పరిష్కారం కాలేదని ఆయన పేర్కొన్నారు.